# బ్రహ్మోత్సవాలు రండి

**సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వాన పత్రం అందజేసిన జోగులాంబ ఆలయ కమిటీ సభ్యులు**

అలంపూర్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్తః అష్టాదశ శక్తి పీఠాల్లో ఐదో శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ బాలబ్రహ్మేశ్వరీ అమ్మవారి ఆలయంలో అత్యంత వైభవంగా జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఆలయ కమిటీ సీఎం రేవంత్‌రెడ్డిని కోరింది. ఈమేరకు సోమవారం ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి పురేందర్‌కుమార్, ప్రధాన అర్చకుడు ఆనంద్‌శర్మ , సీనియర్ అసిస్టెంట్ చంద్రయాచారి కలిసి హైదరాబాద్‌లో సీఎంతోపాటు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండాసురేఖను కలిసి ఆహ్వానం అందజేశారు.




# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


## ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి..

**ప్రజావాణికి 62 ఫిర్యాదులు : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాఫణికి మొత్తం 62 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఓజే వెంకటరమణ, జడ్పీసీఈఓ యాదయ్య, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలి...

**ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు నుండి స్వీకరించిన ఆర్జీలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి సత్వరం పరిష్కారం చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో అందజేసిన అర్జీల పరిష్కారంపై ఆన్‌లైన్‌లో మున్సిపల్ కమిషనర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ అర్బన్ తహసిల్దార్‌లతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్‌ఓ రవికుమార్, జడ్పీ సీఈఓ రాఘవేంద్రరావు, డిఆర్‌డిఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



## దళారులను నమ్మకండి :ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు త్వరలో తులం బంగారం, రెండు లక్షల రుణమాఫీ సంక్షేమ పథకాలలో లబ్దిదారులకు నగదు పెంచి ఇవ్వడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మక్తల్ తహసిల్దార్ సువర్ణ రాజ్ ఆధ్వర్యంలో 181 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కొందరు కొన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ ప్రభుత్వం రాకుంటే సంక్షేమ పథకాలను నిలిపివేస్తారని ప్రచారం చేయడం జరిగిందని దీన్నే ప్రజలు నమ్మలేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడంతో జరిగిందని, ఎన్నికల ముందు తమ ప్రభుత్వం చెప్పిన విధంగా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు తులం బంగారం ఇస్తామని గృహలక్ష్మికి ఐదులక్షలు,ఉచిత వైద్యంకోం రూ.10లక్షలు, ప్రతి వ్యక్తికి ఉచిత బియ్యం, ప్రతిఇంటికి రెండువందల యూనిట్ల ఉచిత కరెంటు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం పేదల కష్టాలు తీర్చడానికే కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందని ప్రజలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించా రని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ది గువ, పేద, మధ్య తరగతి కుటుంబాలను ఆదుకునేందుకు సంక్షేమ పథకాల్లో నగదు పెంచుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. కార్య క్రమంలో తహసిల్దార్ సువర్ణరాజు, వారి సి బ్బంది, మండల పార్టీ అధ్యక్షులు గణేష్‌కు మార్, టౌన్ పార్టీ అధ్యక్షుడు బోయ రవి, కోళ్ల వెంకటేష్, సీనియర్ కట్ట సురేష్, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జితో ప్రజలకు మేలు..

**ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**అప్పన్నపల్లి వద్ద ఆర్‌యుబికి శంకుస్థాపన**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి అందుబాటులోకి రావడం ప్రజలకు మేలు జరుగుతుందని,మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మహబూ బ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని అప్పన్నపల్లి దగ్గర నిర్మించిన అండర్‌గ్రౌండ్ రైల్వే బ్రిడ్జిని ఆయన మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడు మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఈ బ్రిడ్జి వల్ల వాహనదా రులకు, పాదచారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన చెప్పారు. ప్ర యాణ సమయం కూడా ఆదా అవుతుందని ఆయన అన్నారు. ఇంతకుముందు ఒకే మార్గం ఉండడం వల్ల వాహనచోదకులు కాస్త ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కొనే వారని, ఇకనుంచి ఆ పరిస్థితి ఉండదని ఆయన అన్నారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, బెక్కరి మదుసూ దన్‌రెడ్డి, కౌన్సిలర్ రామాంజనేయులు హనీఫ్ అహ్మద్, సాదుల్లా తదితరులు పాల్గొన్నారు.



## మోడీ హయాంలో దేశాభివృద్ధి..

**- జడ్చర్ల రైల్వే స్టేషన్‌కు రూ.11కోట్ల నిధులు**

**- జడ్చర్లలో వర్చువల్ విధానంలో అమృత్ భారత్ స్టేషన్ పథకం ప్రారంభం**

**- హాజరైన ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** మోడీ హయాంలోనే దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ దేశాల్లో నేడు 5వ స్థానంలో నిలిపిన ఘనత మోడీకే దక్కుతుందని, 2047ఏడాదికి దేశాన్ని మొదటి నిలపడమే కాకుండా అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ప్రధానీ మోడీ ముందుకు సాగుతున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్‌లో భాగంగా జడ్చర్ల రైల్వే స్టేషన్‌లో వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి డీకే అరుణ హాజరయ్యారు. రాష్ట్రంలో రూ.5071కోట్లలో ప్లైఓవర్, అండర్‌పాస్‌ల నిర్మాణంతో పాటు స్టేషన్ల ఆధునికీకరణ చేపట్టనున్నట్లు పేర్కొ న్నారు. నేడు రైల్వే స్టేషన్ల అభివృద్ధితో పేదలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. రైల్వే స్టేషన్లలో ఎయిర్‌పోర్ట్‌కు మించి వసతులు కల్పించనున్నట్లు తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఇంత పెద్ద మొత్తంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై విద్యార్థులకు పలు రకా ల సాంస్కృతిక పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులు దీక్షిత్, సాయి, ప్రనుష, అనన్య, దినేష్, అనుష్క, మనస్వితోపాటు పలువురికి బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సారికా రామ్మోహన్, బీజేపీ నాయకులు బాలాత్రిపుర సుందరి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహి తీరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, సీఐ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# క్రమబద్ధీరణకు గ్రీన్ సిగ్నల్

- గతంలో ఎల్‌ఆర్‌ఎస్-2020 కింద దరఖాస్తులు
- కోర్టు వివాదంతో నిలిచిన రెగ్యులరైజేషన్
- మార్చి 31వరకు లేఅవుట్ల క్రమబద్ధీకరణ గడువు
- అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు





మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: అనుమతి లేకుండా లే అవుట్లు చేసిన కారణంగా ఇండ్ల నిర్మాణాలకు ఇబ్బందులు పడుతున్న వారికి కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎల్‌ఆర్‌ఆర్ లే అవుట్ల క్రమబద్ధీకరణపై కీలక నిర్ణయం తీసుకున్నది. క్రమ బద్ధీకరణకు అవకాశం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నది. ఈమేరకు వచ్చే నెల 31వరకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకున్న వారికి ఈ అవకాశం లభించనున్నది. ఈ ప్రక్రియ పూర్తయితే గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలకు భారీగా ఆదాయం సమకూరనున్నది. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారితోపాటు కొత్త దరఖాస్తు చేసుకునే వారికి కూడా అవకాశం కల్పించడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**క్రమబద్ధీకరణ లేక ఇబ్బందులు**

లేఅవుట్లు లేని ప్లాట్ల కొనుగోలు చేసిన లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవడవానికి నానా ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ఇల్లు కట్టాలంటే కరెంట్, మీటర్, ఇంటి నెంబర్, బ్యాంక్ లోన్లు ఇలా ప్రతి సందర్భంలోనూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నది. దీనికారణంగా అటు ఇల్లుకట్టుకోలేక, ఉన్న ప్లాటు ఇతరులకు విక్రయించుకోలేక ఎవరికి చెప్పుకోలేక ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. గత ప్రభుత్వం 2020లో ఎల్‌ఆర్‌ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం) కింద దరఖాస్తులు ఆహ్వానించింది. ఈక్రమంలో ఒక్కో మున్సిపాలిటీ నుంచి వేలల్లో దరఖాస్తులు వచ్చాయి. దీంతో నిర్ణీత ఫీజు తీసుకొని క్రమబద్ధీకరించాలని నిర్ణయం తీసుకున్నది. ఈ పథకానికి సంబంధించి హైకోర్టులో పలు కేసులు దాఖలు అయ్యాయి. దీంతో ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు. దేవాదాయ, వక్ఫ్,కోర్టు వివాద భూములు మినహా మిగతా అన్ని రకాల లేవుట్లను క్రమబద్ధీకరించనున్నారు. పల్లె,పట్టణం అనే తేడా లేకుండా చాలా దరఖాస్తులు వచ్చా యి. ఉమ్మడి మహబూబ్‌నగర్ లోని అన్ని మున్సిపాలిటీల్లో వేలల్లో దరఖాస్తులు వచ్చాయి. మహబూబ్‌నరగ్ 31వేలు, భూత్పూర్‌లో 18వేలు, వనపర్తిలో 32వేలు అందినట్లు అధికారుల లెక్కల ద్వారా తెలస్తున్నది. జడ్చర్ల మున్సిపాలిటీలో ఎల్‌ఆర్‌ఎస్ కింద 17134 దరఖాస్తులు రాగా, 235 దరఖాస్తులు క్లియర్ చేయగా, 16899 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఇలా ఒక్కో మున్సిపాలిటీల్లో లబ్ధిదారులు వేలల్లో ఉండడంతో సర్కారు నిర్ణయంతో వారికి మేలు జరగనున్నది.

**గ్యారంటీల అమలుకు నిధులు అన్వేషణ**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలుచేయగా ఈ రెండ్రోజుల్లో మరో రెండు గ్యారంటీలను అమలు చేసేందుకు కార్యచరణ కూడా రూపొందించారు. అందులో భాగంగా ఆదాయ మార్గాల అన్వేషణలో భాగంగా సోమవారం ఎక్సైజ్, మున్సిపల్ ఇలా వివిధ శాఖలో అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. లక్షలాది మంది గత మూడున్నరేండ్లుగా ఎదురుచూస్తున్న క్రమంలో ఎల్‌ఆర్‌ఎస్ పథకం పేదలకు వరంలా మారనున్నది. ఇందులో భాగంగా ఎల్‌ఆంఎస్ పథకం కింద అక్రమ లేఅవుట్లను రెగ్యులరైజ్ చేసేందుకు సర్కారు నిర్ణయం తీసుకున్నది. ఈ పథకం కింద 2020లో రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల వరకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈమేరకు ఇవన్నీ నిర్ణీత ఫీజు నిర్ణయించి రెగ్యులరైజ్ చేస్తే సర్కారుకు సుమారు రూ.10వేల కోట్ల వరకు ఖజానాకు ఆదాయం చేకూరనున్నట్లు అంచనా వేస్తున్నారు.

# జెనరిక్‌తో తక్కువ ధరలకే మందులు...

**- దీర్ఘకాలిక రోగులకు ప్రయోజనం ... - సగానికి పైగా తగ్గుతున్న మందుల ఆర్థికభారం**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త :** సహజంగా చాలా మందిలో తక్కువ ధరకు వస్తున్నాయంటే ఒక రకమైన చిన్న చూపు బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ ఎక్కువగా ఉంటుంది. ఇక్కడ తక్కువగా వస్తుందంటే ఇందులో నాణ్యత లేదమో అన్న అనుమానం ప్రతి ఒక్కరిలో మదిలో మొదలుతూనే ఉంటుంది. మనలో ఉన్న ఆ అనుమానాన్ని అడ్డుపెట్టుకుని మందుల కంపెనీలు సొమ్ము చేసుకుంటున్నాయి. వైద్యం కోసం వచ్చే నిరుపేద ప్రజలకు నాణ్యమైన మందులను అతి తక్కువ ధరలో అందించాలనే ఉద్దేశ్యంతో జెనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేశారు. రోగులకు వైద్యానికి అయ్యే ఖర్చులో సగం మందులు కొనుగోలుకే అవుతుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జెనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేయించింది. అయితే జెనరిక్ మందులను రోగులు వినియోగించేలా వైద్యులు, సంబంధిత అధికారులు సరైన అవగాహన కల్పించకపోవటం, ప్రజలకు జెనరిక్ మందులపై అవగాహనలేమి, అపోహాలు ఉండడం వల్ల జెనరిక్ మందులు అతంత మాత్రమే జరుగుతున్నాయి.

**ధర తక్కువగా ఎందుకు ఉంటుందంటే...**

జెనరిక్ మందులు తక్కువ ధరలకే ఎందుకు ఇస్తారన్న ప్రశ్న చాలా మందిలో ఉంటుంది. మందుల్లోన సరైన రసాయనాలు కలుపకపోవడం వల్లే వాటిని తక్కువ ధరలకు ఇస్తున్నారనే తప్పుడు ప్రచారం. అపోహల వల్ల కూడా చాలా మందికి జెనరిక్ మందులను వినియోగించేందుకు వెనకడుగు వస్తున్నారు. ఏదైనా జబ్బుకు మందును తయారు చేసిన పిదప వాటి అమ్మకాల కోసం మెడికల్ రిప్రజటేటివ్ డీలర్లు ఇలా పలువురు మధ్యవర్తుల కంపెనీ యజమానులు నియమించుకుని వారికి మందులను అమ్మినందుకు గాను కమిషన్‌ను ఇస్తుంటారు. వాటితో పాటు మందుల వినియోగం కోసం విస్తృత ప్రచారం చేయడం వల్ల అయ్యే ఖర్చును తయారు చేసిన మందులపైనే వేసి వినియోగదారులకు అమ్ముతూ ఉండడం వల్ల రోగులకు అధిక రేట్లకు మందులను అమ్మాల్సి వస్తుంది. జెనరిక్ మందుల విషయంలో ఎలాంటి మధ్యవర్తులు ఉండరు. ఎలాంటి ప్రచార ఖర్చులు ఉండవు. ఫలితంగా ఎంఆర్‌పి రేట్ కంటే సగానికి తక్కువ రేట్లకే జెనరిక్ మందులు రోగులకు లభిస్తున్నాయి.




జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన జెనరిక్ మందుల దుకాణం

**తక్కువ ధరకే జెనరిక్ మందులు....**

మందులను తయారు చేసిన పిదప ఫలానా కంపెనీ వారు తయారు చేశారని బ్రాండ్ పేరు ముద్రించి అమ్మటం వల్ల మందులు అధిక ధరలకు మార్కెట్‌లో విక్రయిస్తారు. జెనరిక్ మందుల వారు కంపెనీ పేర్లు ముద్రించకుండా అమ్మకాలు చేస్తూ ఉండటంతో అతి తక్కువ ధరలకే లభిస్తున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి, నర్సింగాయపల్లి శివారులో గల మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్ద జెనరిక్ మందుల దుకాణంను ఏర్పాటు చేసి ప్రజలకు తక్కువ ధరలకే జెనరిక్ మందులను అమ్ముతున్నారు.

# అమృత్ భారత్ స్టేషన్‌లో గద్వాల ఉండటం సంతోషకరం..

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల రైల్వే స్టేషన్ అమృత్ భారత్ స్టేషన్ క్రింద ఎంపిక కావడం శుభపరిణామమని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి.రాములు అన్నారు. సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి వర్చువల్ గా 554 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధికి 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిస్ అండర్‌పాస్‌లు పనులు ప్రారంభించగా గద్వాల రైల్వే స్టేషన్‌లో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ముసిని వెంకటేశ్వర్లు, రైల్వే అధికారులు పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభ దృశ్యాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ రాములు మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ క్రింద గద్వాల రైల్వే స్టేషన్ ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. రూ. 9.49 కోట్ల గద్వాల రైల్వే స్టేషన్ కు మంజూరు చేయడం పట్ల ప్రధానమంత్రికి అభినందనలు తెలిపారు. దేశంలోని 554 రైల్వేస్టేషన్లో ఎంపికైన గద్వాల రైల్వేస్టేషన్లో అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. గద్వాల రైల్వే స్టేషన్ కు 100 ఎకరాల స్థలం ఉన్నదని అట్టి స్థలం వృధా కాకుండా ప్రజోపయోగమైన పనులు చేయాలని రైల్వే అధికారులకు సూచించారు. గద్వాల రైల్వే స్టేషన్ ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నదని ఇక్కడి ప్రజలు కష్టపడి పని చేస్తారని ఎంపీ అన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రాంత అభివృద్ధికి పనిచేస్తున్నారని తాను ఎంపీ అయ్యాక పలు అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేసినట్లు తెలిపారు. శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోని 554రైల్వే స్టేషన్లో గద్వాల ఒకటి కావడం అభివృద్ధి జరగడం సంతోషించదగ్గ విషయం అన్నారు. గద్వాల రైల్వే స్టేషన్లో 20 కొత్త రైళ్ల నడుస్తున్నాయని ప్రతి రైలు ఇక్కడ ఆపే విధంగా రైల్వే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 2013 లో రాయిచూర్ లైన్ పూర్తి అయ్యిందని, డోన్ వరకు డబ్లింగ్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఎక్కడ లేని విధంగా గద్వాల రైల్వే స్టేషన్‌కు మహారాణి ఆదిలక్ష్మి , దేవమ్మ 100 ఎకరాల స్థలం ఇచ్చారని అట్టి స్థలంలో కంపచెట్లు తొలగించి సుందర ప్రదేశంగా తీర్చిదిద్దాలని కోరారు. గద్వాల రైల్వే స్టేషన్ అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు దాదాపు రూ.9.49కోట్ల నిధులు కేటాయించడం పట్ల ప్రధాన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వికాసిత్ భారత్, వికాసిత రైల్వే అంశంపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన ఉపన్యాసం, డ్రాయింగ్, పెయింటింగ్, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డివిజనల రైల్వే అధికారి అరుణ్‌కుమార్ శర్మ మాట్లాడుతూ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్లలో ప్రధాన ద్వారంతో పాటు ప్రయాణ ప్రాంగణం, స్టేషన్‌లోపల, పరిసరాల్లో పరిశుభ్రత పాటించడం ప్రయాణికులకు అనువుగా ఉండే సమాచార సూచికలు వృద్ధిచేయడం,వెయిటింగ్ హాల్స్, టాయిలెట్స్, లిఫ్టులు, ఎస్క లేటర్లు,వన్‌లైటింగ్,అప్‌గ్రేడ్ పార్కింగ్, దివ్యాంగులకు అనుకూలమైన మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, రైల్వేస్టేషన్ మాస్టర్, ఇంజనీరింగ్ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి రాములు, ఎమ్మెల్యే బీకే ఎమ్మార్

## మార్చి 1 వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు...

**అవగాహన కలిగించాలి:జిల్లా కలెక్టర్ జి.రవినాయక్**



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రవినాయక్, అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** విద్యార్థులకు, యువతీ, యువకులకు ఆర్థిక అక్షరాస్యత అంశాలపై అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ఈనెల 26 నుండి మార్చి 1 వరకు చేయండి సరైన ఆరంభం, అవ్వండి ఫైనాన్షియల్లీ స్మార్ట్ (మేక్ ఎ రైట్ స్టార్ట్ అండ్ బికమ్ ఫైనాన్షియల్లీ స్మార్ట్) అనే అంశంతో రిజర్వ్ బ్యాంకు ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలపై రూపొందించిన పోస్టర్‌లు, విడియోలు జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని, సైబర్ పరిశుభ్రత పాటించాలని, బ్యాంకు ఖాతా తెరవడం, విద్యారుణం బ్యాంకు నుండి పొందే అంశాలపై పోస్టర్‌లు, విడియోలు రూపొందించినట్లు తెలిపారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా అన్ని పాఠశాలలు, గురుకులాలు, కళాశాలల్లో ఆర్థిక అక్షరాస్యత అంశాలపై పాఠశాల ప్రార్థన వేళల్లో ప్రత్యేకంగా ఒక ఉపాధ్యాయుని ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కలిగించాలని అన్నారు. డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలు జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని కోరారు. సమావేశంలో డిఆర్‌ఓ రవికుమార్, జడ్పీ సిఈఓ రాఘవేంద్రరావు, డిఆర్‌డిఓ నర్సింహులు, ఎల్‌డిఎం భాస్కర్, ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ అనిల్‌కుమార్, ఏపిజివిబి రీజనల్ మేనేజర్ రవికిశోర్‌రెడ్డి, యుబిఐ ఏజిఎం మూర్తి, పిఎన్‌బి మేనేజర్ అనిల్, ఇండియన్ బ్యాంకు మేనేజర్ విజయప్రభ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు..



**అలంపూర్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** అలంపూర్ పట్టణ కేంద్రంలోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజయుడు సోమవారం దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య నాయుడు అర్చకులు వారిని ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ ఎమ్మెల్సీ ఎమ్మెల్యేను శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్ర సాదాలు అందజేసి ఆశీర్వదించారు. అదే విధంగా బూడి దపాడు దగ్గర నూతనంగా నిర్మిస్తున్న నంది విగ్రహానికి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, రఘురెడ్డి, జిల్లా మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ మండలంలో ఎమ్మెల్యే జీఎంఆర్ విస్తృత పర్యటన



వెల్కిచర్లలో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**భూత్పూర్,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) సోమవారం భూత్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. వెల్కిచర్ల,భట్టుపల్లి,పోతులమడుగు,గోపన్నపల్లిలలో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు,కొత్తమొల్గర గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు అన్నాసాగర్ గ్రామంలో గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలు అడిగితెల్సుకున్నారు. చాలా మంది మహిళలు తమకు పెన్షన్లు అందడం లేదని ఎమ్మెల్యేజీఎంఆర్‌తో విన్నవించుకున్నారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ త్వరలో అర్హులైన మహిళలకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నెలసరి పెన్షన్లు అందించేందుకు చర్యలు చేపట్టిందని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకం అమలులో భాగంగా వచ్చే నెల నుంచి రు.500లకే వంటగ్యాస్ సరఫరా,రెండొందల యూనిట్ల వరకు విద్యుత్తు ఉచిత సరఫరా వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు మందడి నర్సింహ్మారెడ్డి, గోవర్ధన్‌గౌడ్, లిక్కివిజయ్‌గౌడ్,హరియానాయక్,హస్నాపూర్ కొండన్న,మద్దిగట్ల తమ్మన్న గౌడ్,దెందు లక్ష్మీకాంత్‌రెడ్డి,సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలం రుద్ర, ట్రైనర్స్ రవి, నరెందర్‌లను అభినందించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ఐఐటి మొయినాబాద్ సిటిసి ట్రైనింగ్ సెంటర్‌లో 8 నెలల శిక్షణ ముగించుకుని నారాయణపేట జిల్లాకు వచ్చిన నూతన పోలీస్ జాగిలంరుద్ర ట్రైనర్స్ రవి, నరెందర్‌లు, ఆర్ఐ శేఖంబాబుతో కలిసి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్‌ని మ్యాద పూర్వకంగా కలవడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా శిక్షణ పొందిన జిల్లా లలో నారాయణపేట జిల్లాకు చెందిన పోలీస్ జాగిలం రుద్రకు రెండు గోల్డ్‌మెడల్స్, ట్రైనర్ రవి, నరెందర్‌లకు బెస్ట్ ట్రైనర్ అవార్డులు మన జిల్లాకు మొదటి స్థానం రావడం వాటిని తెలంగాణ రాష్ట్ర డిజిపి రవిగుప్త చేతుల మీదుగా తీసుకున్నందున ఎస్పీ అభినందించిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో ఇకపై హత్యలు, దొంగతనాలు జరిగే వాటిపై మరింత లోతుగా పరిశోధన చేసి హంతకులను, దొంగలను పట్టుకోవాలని అధికారులకు తెలిపి ప్రతిరోజు పోలీసు జాగిలాలకు క్రమంతప్పకుండా శిక్షణ ఇవ్వాలని,వాటితోఆకస్మికంగా తనిఖీలు నిర్వహించాలనిఅధికారులకు సూచించారు.డిసిఆర్‌బిడిఎస్పీ ఎ.మహేష్, ఆర్ఐశేఖర్‌బాబు పోలీసు జాగిలం రుద్ర, ట్రైనర్ కానిస్టేబుల్స్ రవి, నరెందర్ పాల్గొన్నారు.

## గురుకులంలో వసతులు కల్పించాలి

◆ బిసిసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ



విద్యార్థులతో మాట్లాడుతున్న కృష్ణ

**జడ్చర్ల,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** జడ్చర్ల మండల కేంద్రంలోని కల్వకుర్తి రోడ్డులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ సోమవారం సందర్శించారు. విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాటాడుతూ 480 మంది విద్యార్థులకు సరిపోను బాత్‌రూంలు, తరగతి గదులు, విశ్రాంతి గదులు లేకపోవడం వల్ల విద్యార్థులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆరుమంది విద్యార్థులు ఉండవలసిన రూములో 20 మందికి పైగా ఉండడం వల్ల వాళ్ల బ్యాగులు పెట్టుకోవడానికి కూడా స్థలం సరిపోక తరగతి గదులలో నిద్రిస్తున్నారని డైనింగ్ హాల్ కూడా ఇరుకుగా ఉందని, హాస్టల్ రూముల స్లాబ్‌పై పెచ్చులు ఊడిపోయి ప్రమాదకరంగా మారాయని, కిటికీలు కూడా లేవని విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగితే జవాబుదారీ ఎవరని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్థానిక ఎమ్మెల్యే తక్షణమే గురుకుల పాఠశాలను సందర్శించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బిసిసేన జిల్లా నాయకులు కుర్వగడ్డపల్లి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు, నియోజకవర్గం కార్యదర్శి రామస్వామిలు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

◆ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు



మండల కేంద్రంలో చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** వేసవిని దృష్టిలో ఉంచుకొని బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రము ఏర్పాటు చేయడం అభినందనీయమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ముందు, ప్రభుత్వ ఆసుపత్రిలో అమ్మసేవాసమితి ఆధ్వర్యంలో చలివేంద్రాలను యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరసింహరాజుతో కలిసి ఆయన ప్రారంభించారు అమ్మ సేవాసమితి నిర్వాహకులు సి. భక్తరాజ్ అమ్మ సేవా సమితి ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రాహుల్, బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సురెందర్‌గౌడ్‌తో పాటు గ్రామస్తులు ఏసేపు, నెహమియా, విజయ్, చిన్న, కర్ణ, చంద్రన్న, భాస్కర్, ఎంబిసి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్‌ను కలిసిన గిరిజన నాయకుడు



**బిజినేపల్లి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మాజీ మంత్రి డా.చిన్నారెడ్డిని మండల గిరిజన నాయకుడు ముడావత్ గోవిందునాయక్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్‌గా నియమితులైన చిన్నారెడ్డిని కలిసి రాష్ట్రంలో ఉమ్మడిపాలమూరు జిల్లాలోని గిరిజన తండాల సమస్యలుపరిష్కరించి అభివృద్ధి వైపు అడుగులు వేసేలా చూడాలని కోరినట్లు ముడావత్ గోవింద్ నాయక్ తెలిపారు. ఆయన వెంట వడ్డెమాన్ తాజా,మాజీ సర్పంచ్‌సుదర్శన్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయాలి

**మండల విద్యాధికారి ఎం.వెంకటయ్య, మండల నోడల్ అధికారి అనిల్‌గౌడ్**



విద్యార్థులతో మాట్లాడుతున్న మండల విద్యాధికారులు

**మక్తల్,ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** మండలంలోని చిట్యాల ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాధికారి యం.వెంకటయ్య, మండల నోడల్ అధికారి అనిల్‌గౌడ్‌లు ఆకస్మికంగా ప్రార్థన సమయంలో హాజరై, విద్యార్థులకు తగిన సూచనలు రోజువారిగా బడికి హాజరు కావాలి సంబంధిత విషయాలపై పట్టు సాధించాలని, పునఃశ్చరణ రివిజన్ జరగాలని 30 రోజులలో విద్యార్థులను విద్యార్థులను పరీక్ష లకు సంసిద్ధులను చేయాలని, సిఎల్ తక్కువగా వాడుకోవాలని, అనవ సరమైన స్థానిక సెలవులు ఇవ్వకూడదని అన్నారు. మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజనం వడ్డన జరగాలని, పరిసరాలను గ్రామ పంచాయతీ వారితో శుభ్రపరచుకోవాలని, విద్యార్థులకు మంచినీటి సౌకర్యం పరిశీలించాలని, విద్యార్థులకు వారి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన ఉండాలని, సిలబస్ సకాలంలో పూర్తిచేసి అందరు విద్యార్థులకు చదవడం రాండమ్‌గా వచ్చేటట్లు ఉపాధ్యాయులు ఒక ప్రణాళికా బద్ధంగా బోధించాలని, వంట ఏజెన్సీలు కూడా పరిశుభ్రత పాటించాలని, ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా ఉండేటట్లు రోజువారిగా ఉపాధ్యాయులు సూచనలు,సలహాలు ఇవ్వాలని బోధనసమయంలో ఉపాధ్యాయులు టిఎల్ఎం బోధన సామాగ్రిని తప్పకుండా వినియోగించాలని, ఉపాధ్యాయుల బోధన,బోధన సాధన రీతిలోజరగాలని సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విభీషణ్, రవిందర్‌రెడ్డి, వరలక్ష్మి, సతీష్‌కుమార్, విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ ఎంపికపై హర్షం

● జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందన్న ఐజేయూ నేతలు



కేక్ కట్‌చేస్తున్న ఐజేయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, జర్నలిస్టులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని విశ్వాసాన్ని టియు డబ్ల్యుజే (ఐజెయు)నేతలు వ్యక్తం చేశారు.సోమవారం మహబూబ్ నగర్‌లోని తెలంగాణ చౌరస్తాలోప్రెస్ అకాడమి చైర్మన్‌గాశ్రీనివాస్‌రెడ్డి ఎంపికపై టియు డబ్ల్యుజె ఐజెయు మహబూబ్‌నగర్ జిల్లా కమిటి ఆధ్వ ర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఐజేయు నేత శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు దతేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.జి రామాంజనేయులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు శేఖర్‌గౌడ్ మాట్లాడారు. జర్నలిజంలో ఓనమాలు నేర్పిన మేధావి, సామాజిక నేత కమ్యూనిస్టు నేత అయిన శ్రీనివాస్‌రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యున్నత గౌరవాన్ని ఇవ్వడం సంతోషదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులకు రాయితీలు, బస్‌పాస్, అక్రిడేషన్ సౌకర్యం విలేఖరులకు హెల్త్‌కార్డు,ఇంటిస్థలాలు మంజూరు వంటి అనేక పథకాలను టియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సాధించిన హక్కుగా కొనియాడారు.

**జర్నలిస్టులకు కులం అంటగట్టొద్దు :** జర్నలిస్టు నేతలకు కులం ప్రాతిదికన అంటగట్టవద్దని సీనియర్ జర్నలిస్లు నేత వార్త వేదిక పత్రిక ఎడిటర్ చంద్రశేఖర్‌గౌడ్ సూచించారు. కొంతమంది వ్యక్తులు శ్రీనివాస్‌రెడ్డి ఎంపికపై అభ్యంతరం వ్యక్తం చేయడానికి కులం పేరుతో మాట్లాడడం అనేది భావ్యం కాదని అభిప్రాయపడ్డారు. సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు పేట వెంకటయ్య, వేపూరుగేరి శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రాజుగౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా నేత రాకేష్ పటేల్,ఎమ్మార్పీఎస్ నేత గద్దం గోపాల్, దినేష్ వెంకట్ భూపతి పాల్గొన్నారు.

**ఉద్యమ బిడ్డకు దక్కిన గౌరవం:** ఉద్యమ బిడ్డకు అరుదైన గౌరవం పేపర్ శ్రీనివాస్ జర్నలిస్టు హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన ఉద్యమబిడ్డ ఐజెయు నేత శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం అరుదైన గౌరవం ఇవ్వడం సంతోషదాయకమని టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యదర్శి పేపర్ శ్రీనివాస్ అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా జర్నలిస్టుల హక్కుల కోసం శ్రీనివాస్‌రెడ్డి అనేక త్యాగశీల పోరాటాలు చేశారని కొనియాడారు. ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రవేంత్‌రెడ్డి, ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా అవకాశం ఇవ్వడం పట్ల ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## ఉద్యమకారులను విస్మరించినందుకు ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారు

**- సీఎం రేవంత్‌రెడ్డిది ప్రజా పాలన : టీపీసీసీ అధికార ప్రతినిధి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్**



మాట్లాడుతున్న టీపీసీసీ అధికార ప్రతినిధి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్

**కల్వకుర్తి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** ఉద్యమకారులను, ఉద్యమ నాయకులను విస్మరించినందుకు ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని టీపీసీసీ అధికార ప్రతినిధి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో బీఆర్ఎస్ నాయకులు రాష్ట్ర నిధులను దోచుకొని తిన్నారని ఎద్దేవా చేశారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్‌తో కలిసి ఠాకూర్ బాలాజీసింగ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు అనాలోచితంగా మాట్లాడుతూ వారి పరువు వారే తీసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రేవంత్‌రెడ్డి పోరాట పటిమనే ప్రధాన కారణమన్నారు. రాష్ట్రంలో మీ మాటలు నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని, రూ.7లక్షల కోట్లు అప్పులు చేశామని ఎన్నికలకు వెళ్లి ఉంటే రెండు సీట్లు కూడా గెలిచేవారు కాదన్నారు. ప్రాంతీయ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేయాల్సిన వసరం లేదని, బీఆర్ఎస్ పార్టీ తన తప్పులను కప్పి పుచ్చుకోవడానికి జాతీయ పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తుందన్నారు.ప్రజా పరిపాలన,ప్రజల హక్కులను కాపాడే పరిపాలనను సీఎంరేవంత్‌రెడ్డి అందిస్తున్నారాన్నరు.కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పాలనను కొనసాగిస్తున్నారని, సీఎం చేపడుతున్న ప్రజా పాలనను ప్రజలందరు స్వాగతిస్తున్నారన్నారు. సమావేశంలో నాయకులుమట్ట వెంకటయ్యగౌడ్, జమ్ముల శ్రీకాంత్ ఉన్నారు.

## ఘనంగా వెంకటేశ్వరస్వామి ద్వితీయ ప్రభోత్సవం

● వైభవంగా అశ్వవాహనసేవ ● ఉత్సవాలలో తగ్గని రద్దీ



మన్యంకొండలో ద్వితీయ ప్రభోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**దేవరకద్ర,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ద్వితీయ ప్రభోత్సవాన్ని సోమవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్రఘట్టాన్ని తిలకించడానికి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చారు. రథోత్సవం జరిగిన మరుసటిరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో బాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని కన్నులపండువలా నిర్వహించారు.అలాగే స్వామివారి అశ్వవాహనసేవ కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మన్యంకొండ స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 19న అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులోని ప్రధానఘట్టమైన రథోత్సవాన్ని కూడ ఇదివరకే అంగరంగవైభవంగా నిర్వహించారు.

**ఘనంగా ద్వితీయ ప్రభోత్సవం:** మన్యంకొండ ఉత్సవాలలో భాగంగా స్వామివారిని మెట్లమార్గం గూండా శోహాయమానంగా అలంకరించిన అశ్వవాహనంపై తేరుమైదానానికి పెద్దఊరేగింపుతో కాడగాల వెలుతురు, మిరుమిట్లు గొలిపే టపాసుల మధ్య స్వామివారిని బ్యాండు, సన్నాయివాయిద్యాల మధ్య హరినామస్మరనల మధ్య తేరుమైదానానికి తీసుకవచ్చారు. అనంతరం వివిధ రకాలపూలు,రంగురంగు విద్యుత్‌బల్బులతో సర్వాంగ సుందరాంగా అలంకరించిన ప్రభవాహనంపై ఉంచి ప్రభోత్సవాన్ని ప్రారంభించారు. జిల్లా నలుమూలలనుండి తరలివచ్చిన భక్తులు స్వామివారి ప్రభవాహనాన్ని లాగడానికి పోటీపడ్డారు. దీంతో దేవస్థానం పరిసరాలు జనసంద్రాన్ని తలపించాయి.ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ప్రభోత్సవం సందర్బంగా సర్ణాభరణ అలంరణలో స్వామివారు తేరుమైదానంలో ప్రభవాహనంపై ఊరేగుతూ భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ సందర్బంగా స్వామివారిని వివిధ బంగారు ఆభర ణాలు, గులాబి పూలమాలల మధ్య మెరిసిపోయారు. ఈ నయనానందకర సుందరదృశ్యాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకించి పోయారు. ఈ సందర్బంగా భక్తులు చేసిన దైవనామస్మరణతో మన్యంకొండ తేరు మైదానం మారుమొగింది.అనంతరం స్వామి వారిని మళ్ళీ అశ్వవాహనంపై గర్భగుడిలోకి తీసుకెళ్ళి అక్కడ వివిద పూజలతో పాటు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.మన్యంకొండ ఉత్సవాల సందర్బంగా దేవస్థానానికి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలిరావడం కొనసాగుతూనే ఉంది. స్వామివారికి ప్రీతిపాత్రమైన దాసంగాలను సమర్పించారు. మరికొంతమంది తలనీలాలు సమర్పించారు.ఈ కార్యక్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్‌తో పాటు అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాస రాజు,ప్రధానపూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారి పల్లకిసేవలో దేవస్థానం చైర్మన్, పురోహితులు

## ప్రజల సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల్ల రాజేష్‌రెడ్డి**



లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమం కోసం పాటు పడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు తీసుకొచ్చిన ఘనత ఆయన దక్కిందని కొనియాడారు.నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 2నెలలు గడుస్తున్న పేదల ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలవు తుందని, త్వరలోనే ప్రియాంకగాంధీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి మరో రెండు పథకాలు 200 యూనిట్లు తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి, రూ.500లకు సిలిండర్‌పథకాన్ని అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వాలు హామీలు ఇచ్చారే తప్ప ఏ ఒక్క హామీని నేరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వమని, అందరి సంక్షేమం కోసం కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పాలనను కొనసాగిస్తూ అందరి అశీస్సులు సీఎం రేవంత్‌రెడ్డి పొందుతున్నారన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీనివాసులు, సుల్తాన్, నిజామొద్దిన్, అచ్యుతారెడ్డి, జెడ్పీటీసీ రోహిణి, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్‌పై స్పెషల్ డ్రైవ్

**మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో విస్తృత తనిఖీలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేధంపై సమరం కొనసాగుతున్నది. సోమవారం మున్సిపల్ అధికారులు తమ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మార్కెట్ ఏరియా, ప్రభుత్వ ఆసుపత్రి, పద్మావతి కాలనీలో పలు దుకాణాల్లో రైడ్ నిర్వహించారు. 156 కిలోల ప్లాస్టిక్ కవర్లను బ్యాన్‌చేసి, 20,900 జరిమానా విధించారు. కాలుష్య రహిత సమాజానికి, ప్లాస్టిక్ రహిత మున్సిపాలిటీ సాధించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని సందర్భంగా సిబ్బంది కోరారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే



బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే విజేయుడు

**అలంపూర్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కార్యకర్తలకు అండగా ఉంటామని ఎమ్మెల్యే విజేయుడు అన్నారు. సోమవారం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన ఎల్ఓసి పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే విజేయుడు అందజే శారు. అలంపూరు నియోజకవర్గం రాజోలీ మండలానికి చెందిన తిమ్మోజి కూతురు అనారోగ్యం వల్ల చికిత్స కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష పది వేల రూపాయలు ఎల్ఓసి అందజేశారు. ఈ కార్యక్రమంలోనాయకులునాగేశ్వర్‌రెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## మోపా జిల్లా అధ్యక్షుడిగా కొంకలి లోకేశ్వర్



**బిజినపల్లి,ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా పాలెం గ్రామానికి చెందిన కొంకలి లోకేశ్వర్‌ను నియమించినట్లు మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన లోకేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ కులస్తులు సరైన రిజర్వే షన్లకు నోచుకోవడం లేదని వెంటనే ప్రస్తుతం ఉన్న బిసి డి గ్రూపు నుండి బిసి ఎ గ్రూపులోకి మార్చడానికి తగిన చర్యలు తీసుకోవాలని మోపా ఉద్య మిస్తుందని అన్నారు. ముదిరాజ్ కులస్తులను వెంటనే బిసి ఏ గ్రూపులోకి మార్చాలని, లేదంటే ప్రత్యేక రిజర్వేషన్ గ్రూపును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే నెలలో జరిగే కులగణనలో ముదిరాజ్ జనాభాను క్షుణ్ణంగా లెక్కించాలని, అందుకు కావాల్సిన కార్యాచరణ ప్రారంభించేలా కృషి చేయాలని కోరారు. రూ.1000 కోట్లతో ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు.తమకు జిల్లా అధ్యక్షుడు బాధ్యతలు అప్పగించిన మోపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్‌కు, రాష్ట్ర కమిటికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కరాటేలో విద్యార్థుల ప్రతిభ



కరాటే పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన దృశ్యం

**చిన్నచింతకుంట,ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** మాగనూరు మండలంలో ఉమ్మడి జిల్లా స్థాయి కరాటేపోటీల్లో గౌతమ్‌మోడల్ స్కూల్ విద్యార్థులు పాల్గొని ప్రతిభ చూపారు. కరాటే మాస్టర్ శేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులు కరాటేలో మెలకువలు నేర్చుకుని ఉమ్మడి జిల్లాస్థాయికరాటే పోటీలో గ్రీన్,ఎల్లో బెల్టులు సాధించి ప్రశంసా పత్రాలను అందుకున్నారు.ముమ్ముందు కరాటే పోటీల్లో విద్యార్థులు బ్లాక్ బెల్టు సాధించాలని పాఠశాల కరస్పాం డెంట్ రాజేందర్‌రెడ్డి ఆకాంక్షించారు.విద్యతో పాటు కరాటే పోటీలో రాణించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కరాటే పోటీలో రాణించి పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని ఆయన కోరారు. పాఠశాల ప్రిన్సిపల్ రాధిక, ఉపాధ్యాయ బృందం కరాటే పోటీలో బెల్టులను సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ రాధిక,ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** వెల్దండ మండలం గానుగట్టుతాండ గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అన్నిరంగాల్లో అభివృద్ధి పర్చుకుంటామని మాజీ సర్పంచ్ పత్యానాయక్ అన్నారు. గానుగట్టుతాండ పరిధిలోని ఇసుకబోడుతాండలో రూ.5లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మాజీ సర్పంచ్ పత్యానాయక్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గానుగట్టుతాండ గ్రామ పంచాయతీలోని తాండలకు ఎమ్మెల్యే నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాత్లావత్ గోపాల్‌నాయక్, సికిందర్, పున్య, హన్మనాయక్, పంచాయతీ కార్యదర్శి మాధవి ఉన్నారు.


## పాఠశాలపై చర్యలు తీసుకోవాలి



పాఠశాల వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘం నాయకులు

**వెల్దండ, ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** శాస్త్ర ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులకు సరైన సమయంలో జీతాలు చెల్లించకుండా, జీతాలు అడిగిన ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, పాఠశాల యాజమాన్యంపై చర్యలు చేపట్టాలని కోరుతూ విద్యార్థి సంఘం నాయకులు సంతోష్, మహేష్‌ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తూ పాఠాలు బోధించిన ఉపాధా యయులకు జీతాలు చెల్లిచకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రాహుల్‌నాయక్, పర్వతాలు, మహేందర్, దేవ్‌సింగ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ఆత్మకూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండల కేంద్రంలోని బాలి కోన్నత పాఠశాలలో విద్యార్థి నులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకు న్నారు. డీఈవోగా ఆయేషా ,ప్రధానోపాధ్యాయులుగా ఉష,ఎంఈఓగా నవ్య,ఏఎంవోగా లక్ష్మి,కస్తూరి, పల్లవి,రూప,పావని తమ విధులను నిర్వహించారు.అనంతరము విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, సురేఖ,బండారు సునీత,ఇందిర,వరలక్ష్మి,ఉత్తుబాయి, రాజేశ్వరి,శ్వేత, జమున రాణి పద్మజ పాల్గొన్నారు.

## కలెక్టర్ రవినాయక్ ఉదారత

### మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** జడ్చర్ల మండలం ఉదండాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మిపతి అనే వ్యక్తి హైద్రాబాద్‌కు కూలీ పని నిమిత్తం వలస వెళ్లాడు. అక్కడ ఒక హత్య కేసులో సంబంధం లేకుండా రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పుతో జీవితఖైదు విధించగా 7 సంవత్సరాలు శిక్ష అనుభవించాడు. పై కోర్టుకు అప్పీలు వెళ్లడంతో హైకోర్టు తీర్పుతో శిక్ష రద్దు చేయడం జరిగింది. ఈ సమయంలో అతని కుటుంబ ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేక అతని భార్య పిల్లల పోషణకు ఇల్లు అమ్ముకుని ఇబ్బంది పడ్డారు. లక్ష్మిపతి అనారోగ్యంతో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇవ్వగా జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ మానవతా హృదయంతో స్పందించి జిల్లా కలెక్టర్ దగ్గర నిధులనుండి అతనికి కిరాణా షాపు ఏర్పాటుకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి లక్ష కోట్లు బడ్జెట్ కావాలి

● మాజీ సీఎం కేసీఆర్ డేంజర్ అనుకుంటే సీఎం రేవంత్‌రెడ్డి ఎమ డేంజర్ : కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి



**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మాజీ సీఎం కేసీఆర్ డేంజర్ అనుకుంటే ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఎమ డేంజర్‌గా ఉన్నాడని కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి సోమవారం గద్వాలలో అన్నారు. గత సీఎం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించడంతో అతనిని ప్రజలు ఫామ్ హౌస్‌కి పంపటం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి లక్ష కోట్లు బడ్జెట్ కావాలన్నారు. గత ప్రభుత్వం అప్పుల కుప్ప చేసి ప్రజలనుమోసం చేస్తేప్రస్తుత ప్రభుత్వం కూడాఅదే పరిస్థితిలో ఉందన్నారు. అప్పులపాలైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఎలా నడిపిస్తారు అన్నది చెప్పకుండా పాత ప్రభుత్వం చేసిన తప్పుల్ని రోజు రోజు ప్రజలకు వివరించడానికి ప్రస్తుత ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తుందని అన్నారు. ప్రజలకు ఏమి చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతాపత్రం విడుదల చేయడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాత ప్రభుత్వంను తిట్టడానికి సరిపోతుందన్నారు. మోదీ ప్రభుత్వం ఇప్పటికే 9 వేల కోట్లు రాష్ట్ర సంక్షేమం కోసం ఆర్థిక సహకారం అందించిన ఘనత నరేంద్రమోడీకే దక్కుతుంది అన్నారు. కాళేశ్వరంపగిలిన ప్రాజెక్టుగాచూయించడం కాంగ్రెస్ పనిగా పెట్టుకుందన్నారు. నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ పార్లమెంటు స్థానాల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించడాం ఖాయమని అన్నారు. బంగారు తెలంగాణను ఇత్తడి తెలంగాణ కేసీఆర్ చేస్తే ఇత్తడి తెలంగాణను మట్టి తెలంగాణ చేసేలా రేవంత్‌రెడ్డి ఉన్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారుశృతి,యాత్ర ఇంచార్జి నెల్లిశ్రీవర్ధన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు అప్సర పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఎగ్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీకి పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి, కౌన్సిలర్ రజక జయశ్రీ, జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు నరసింహ, రామిరెడ్డి, అనిల్ తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యలపై పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుంది

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారినికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అడిషనల్ ఎస్పి రామదాసు తేజావత్ అన్నారు. వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,ఐపీఎస్ ఆదేశాను సారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ ఎస్.పిరామదాసు తేజోవత్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది.ఈ రోజు జిల్లా నలుమూలల నుండి మొత్తం 10 ఫిర్యాది దారులు రావడం జరిగినది.భార్యాభర్తల ఫిర్యాదులు 04 భూతగాదా ఫిర్యాదులు 06.

## బిజేపి ఇంటరాక్షన్ సమావేశంలో కొండ ప్రశాంత్‌రెడ్డి

**దేవరకద్ర,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లోని బిజేపి కార్యాలయంలో సోమవారం కేంద్రపథకాల లబ్దిదారులతో జరిగిన ఇంటరాక్షన్ పార్టీ నాయకుల సమావేశంలో దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికే.అరుణ,మహబూబ్‌నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి,పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణవర్ధన్‌రెడ్డి,అసెంబ్లి కన్వీనర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజేపిలో చేరిన బీఆర్‌ఎస్ నాయకుడు రాచాలరాజు




**దేవరకద్ర,ఫిబ్రవరి26,ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లోని బిజేపి కార్యాలయంలో సోమవారం దేవరకద్రకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు రాచాల రాజు బిజేపి పార్టీలోకి చేరారు.మహబూబ్‌నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి,దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికే.అరుణ సమక్షంలో పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా రాచాలరాజుకు పార్టీ కుండువా కప్పి అరుణ స్వాగతం పలికారు.వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆమెసూచించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కృష్ణవర్ధన్‌రెడ్డి,అసెంబ్లి కన్వీనర్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 77 ఎంఎల్‌డీ మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ సందర్శన...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** 77 ఎంఎల్‌డీ గౌరిదేవీపల్లి మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి సందర్శించారు. మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి నీటి శుద్ధి ఎలా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా శుద్ధ జలాలు అందించాలన్నారు. పనులు పూర్తి కాని చోట పనులు పూర్తి చేసి ప్రతి ఇంటికి మంచినీరు అందే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ సుధాకర్‌సింగ్, డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి తోడ్పడండి

**ఆలంపూర్ ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మండల అభివృద్ధికి తోడ్పాలని నూతన ఎంపీడీవో జబ్బర్ కి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి , ఎమ్మెల్యే విజేయుడు సూచించారు. ఇటీవలే బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో జబ్బర్ సోమవారం ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల జడ్పీటీసీ హనుమంత్‌రెడ్డి, కలుగొట్లపీఏసీఎస్ చైర్మన్‌ఉయ్యాలవాడగజేందర్‌రెడ్డి, రంగారెడ్డి ఉన్నారు.

# వనపర్తి మున్సిపాలిటిలో అవిశ్వాసం

- నాలుగుసార్లు సమావేశాలు విఫలం
- బిఆర్‌ఎస్ నుండి బిఆర్‌ఎస్‌కే పట్టంగా మారనున్న వైనం..
- బిఆర్‌ఎస్ పార్టి కౌన్సిలర్లే అవిశ్వాసం వైపు అడుగులు..
- అవిశ్వాస తీర్మానంపై కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసిన అధికార ప్రతిపక్ష కౌన్సిలర్లు
- తెరపైకి వచ్చిన చైర్మన్, వైస్ చైర్మన్లుగా పుట్టపాకుల మహేష్, పాకనాటి కృష్ణయ్య
- సంతకాల్లో కౌన్సిలర్లు .. వినతిపత్రంలో భర్తలు



సంతకాలలో మాత్రమే కనిపించిన మహిళా కౌన్సిలర్ల పేరు

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటి పరిధిలో చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌పై అధికార, ప్రతిపక్ష పార్టికి చెందిన కౌన్సిలర్లు అసమ్మతి రాగాన్ని ఎత్తుకున్నారు. ఆ దిశగా సోమవారం 13 మంది కౌన్సిలర్లు చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ తీర్మాన పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జరిగిన మొదటి సారి జరిగిన మున్సిపాలిటి ఎన్నికల్లోవనపర్తి మున్సిపాలిటి పీఠాన్ని బిఆర్‌ఎస్ పార్టి దక్కించుకుంది. మళ్లీ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే గెలిస్తే తమ పీఠాలు పదిలంగా ఉంటాయని ఆ వర్గాల నేతలు భావించారు.కానీసీన్ మొత్తం రివర్స్ అయ్యింది. అసెంబ్లీ ఎన్ని కల్లో కాంగ్రెస్ అభ్యర్థి తూడి మేఘారెడ్డి విజయం సాధించి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఒక్క సారిగా వనపర్తి రాజకీయాల్లో మార్పు రావడంతో కొద్దిరోజులు మాములుగాఉండి మెల్లగా అసమ్మతి రాగంను మొదటగా బిఆర్‌ఎస్ పార్టి కౌన్సిలర్లు ఎత్తుకున్నారు. ఎక్కడైనా అవిశ్వాసం పెడితే ప్రతిపక్షంనుండి అధికారపక్షందక్కడం సహజంగా కనిపిస్తుంది.కాని ప్రతిపక్ష పార్టి బిఆర్‌ఎస్ నుండి ప్రస్తుతం చైర్మన్, వైస్ చైర్మన్ స్థానంలో బిఆర్‌ఎస్ నుండి చైర్మన్,వైస్ చైర్మన్‌గా అయ్యేఅవకాశాలు ఉండడం విశేషం.

**బిఆర్‌ఎస్ పార్టి కౌన్సిలర్లే అవిశ్వాసం వైపు అడుగులు..**

గత మున్సిపాలిటి ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టి నుండి కౌన్సిలర్ల టిక్కెట్ ఆశించినా టిక్కెట్ రాకపోవడంతో స్వతంత్ర్య అభ్యర్థిగా ఫోటీ చేసి చీర్ల సత్యం సాగర్, చంద్రకళలు విజయం సాధించారు. ఎన్నికల ఫలితాలు సాయంత్రం 5 గంటల వరకు రాగా 6 గంటలకు తిరిగి అప్పటి టిఆర్‌ఎస్ ప్రస్తుత బిఆర్‌ఎస్ పార్టిలో చేరారు. తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడిగా, బిఆర్‌ఎస్ పార్టి నుండి రెండు సార్లు గెలిచిన గట్టు యాదవ్‌ను చైర్మన్‌గా, వరుసగా మూడు సార్లు గెలిచిన వాకిటి శ్రీధర్‌ను వైస్ చైర్మన్‌గా అంగీకరిస్తూ అప్పటి అధికార పార్టి కౌన్సిలర్లు 25 మంది ఉండడంతో ఏకగ్రీవ తీర్మానంను గతంలో చేసుకున్నారు. గత సంవత్సరం కాలంగా ప్రస్తుతం చైర్మన్, వైస్ చైర్మన్ పనితీరుపై మున్సిపాలిటి సర్వసభ్య సమావేశంలో అధికార పార్టి కౌన్సిలర్లు ప్రతిపక్ష కౌన్సిలర్లుగా మారి ఎండగడుతూ విమర్శిస్తూవచ్చారు. గత డిసెంబర్ నెలలో ఒక్క సారిగా రాజకీయాల్లో మార్పు రావడంతోగత అధికార పార్టి కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానంకు తెరలేపారు.



వనపర్తి మున్సిపాలిటి కార్యాలయం

**నాలుగుసార్లు సమావేశాలు విఫలం ...**

అవిశ్వాస తీర్మానం పెట్టాలంటూ బిఆర్‌ఎస్ పార్టి కౌన్సిలర్లందరు ఎన్నికల సమయం కన్నా ముందే అసమ్మతి రాగాన్ని తెరపైనికి తీసుకుని వచ్చారు. అప్పటి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కౌన్సిలర్లందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి వేగంగా అభివృద్ధి జరుగుతున్న సమయంలో ఇలాంటి వద్దు అని నచ్చచెప్పడంతో సమస్య సద్దుమనిగింది. ఎన్నికల ఫలితాల తరువాత తిరిగి అవిశ్వాస తీర్మానం అంశంకు తెర మీదకు తీసుకుని వచ్చారు తిరిగి వాళ్లందరిని మాజి మంత్రి పిలిపించి నచ్చచెప్పడంతో ఆగిపోయి, ఇలా నాలుగు సార్లు అవిశ్వాసం అంశాన్ని తెరమీదకు తీసుకుని రావడం నచ్చచెప్పడంతో ఆగిపోవడం జరిగింది. సోమవారం అవిశ్వాసం పెట్టాలంటూ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.



కలెక్టర్‌కు అవిశ్వాస తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న కౌన్సిలర్లు, పాల్గొన్న మహిళ కౌన్సిలర్ల భర్తలు

**తెరపైకి వచ్చిన చైర్మన్, వైస్ చైర్మన్లుగా పుట్టపాకుల మహేష్, పాకనాటి కృష్ణయ్య**

ప్రసుత్తం బిఆర్‌ఎస్ పార్టి నుండి ఉన్న చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌లు వద్దూ అంటూ అవిశ్వాస తీర్మానం చేసి కలెక్టర్‌కు అధికార ,ప్రతిపక్ష పార్టిల కౌన్సిలర్లు వినతిపత్రాన్ని అందజేశారు. అవిశ్వాసం తీర్మానం అయిపోయిన తరువాత బిఆర్‌ఎస్ పార్టికి చెందిన కౌన్సిలర్లో మున్సిపాలిటి చైర్మన్‌గా పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్‌గా పాకనాటి కృష్ణయ్యలు అవుతారని బహిరంగంగా కౌన్సిలర్లు చర్చించుకుంటున్నారు. గతంలో 25 మంది ఉన్న బిఆర్‌ఎస్ పార్టి కౌన్సిలర్లో చీర్ల సత్యం సాగర్, విభూతి నారాయణలు ఎన్నికల సమయం కన్నా ముందే కాంగ్రెస్ పార్టిలో చేరగా, చైర్మన్,వైస్ చైర్మన్‌లు మినహాయిస్తే 21 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో 13 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం వైపు ఉండడం విశేషం.

**మహిళా కౌన్సిలర్ల స్థానంలో వినతిపత్రాన్ని అందజేతలో వారి భర్తలు ....**

మహిళలకు అన్నింటిల్లో సగ భాగం ఇవ్వాలని అన్ని రంగాల్లో ముందుకు రావాలంటూ మహిళా దినోత్సవం రోజున నాయకులు అధికారులు చెప్పిన చెబుతున్న సందర్భాలు చాలానే ఉన్నాయి వినిపిస్తాయి.అవి కేవలం సభలు సమావేశాలకే పరిమితి అయ్యింది.అవిశ్వాస తీర్మానం పెట్టాలంటే ప్రజల చేత ఎన్నుకోబడిన కౌన్సిలర్లు ఉండాలి కాని అందుకు విరుద్దంగా మహిళ కౌన్సిలర్లు గెలిచిన వార్డుల్లో ఏపని కావాలన్నకౌన్సిలర్లమ్మ కంటే కౌన్సిలరయ్యను కలవాల్సిందే అన్నట్లుగా మారింది. ప్రతి విషయంలో భర్తలదే పై చేయిదిశగా తాము చెప్పిందే వేదం అన్నట్లుగాఅధికారికంగా ఇచ్చే అవిశ్వాసతీర్మానంలో కూడాసంతకాలు కౌన్సిలర్లమ్మ పెట్టగా కలెక్టర్‌కువినతి పత్రాన్ని అందజేయడంలోమాత్రం భర్తలు రావడం విశేషం గా మారింది. ఇంతకు మావార్డుల్లో గెలిచింది మహిళా కౌన్సిలర్లా లేక పురుష కౌన్సిలర్లా అని ఆయా వార్డుల ప్రజలు ముక్కునవేలు వేసుకుంటున్నారు.

**వినతిపత్రం అందజేతలో కనిపించని మహిళా కౌన్సిలర్లు ....**

వనపర్తి మున్సిపాలిటిలో అవిశ్వాస తీర్మానం హాట్ టాఫిక్ గా మారింది. అంతకన్నా ఎక్కువగా అధికారిక కార్యక్రమంలో మహిళ కౌన్సిలర్ల స్థానంలో వారి భర్తలు ఉండడం ఇంకా హాట్ టాఫిక్‌గా మారింది. 5వ వార్డు కౌన్సిలర్ శాంతి స్థానంలో రమేష్ నాయక్, 18వ వార్డు కౌన్సిలర్ సత్యమ్మ స్థానంలో శరవంద, 19వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ స్థానంలో ఎల్‌ఐసి కృష్ణ, 28వ వార్డు కౌన్సిలర్ మంజుల యాదవ్ స్థానంలో గోపాల్ యాదవ్‌లు ఉన్నప్పటికి చూసి చూడనట్లుగా వ్యవహరించడం ఏంటని ప్రజలు విమర్శిస్తున్నారు.

## సంతు సేవాలాల్ మహరాజ్ జీవితం అందరికి ఆదర్శప్రాయం

● అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ

**లింగాల,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య దైవం సంతుసేవాలాల్ మహరాజ్ అందరికి ఆదర్శప్రాయమని ఎమ్మెలేయ డా. చిక్కుడు వంశీ కృష్ణ అన్నారు. సంతు సేవాలాల్ మహరాజ్ 285 జయంతి ఉత్సవాల్లో భాగంగా లింగాల మండల కేంద్రంలోని భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు బస్టాండ్ నుంచి మేరమ భవాని ఆలయం వరకు బంజారాలు ర్యాలీగా నిర్వహించారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహరాజ్ యావత్ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్యమూర్తిని, గిరి జనులకు ఆదర్శప్రాయుడే కాకుండా దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మిక వేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంతు సేవాలాల్ మహరాజు చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహరాజ్ తన బోధల వల్ల బంజారా జాతి పురోగమించడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సేవాలాల్ మహరాజ్ చూపిన మార్గంలో పయనించి ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఎమ్మెల్యే నిధులు నుంచి సంతు సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణం కోసం సరిపడా నిధులు కేటాయిస్తామని అన్నారు. కార్యక్రమంలో మద్దిమడుగు పీఠాధిపతి జైరాం గురుస్వామి, జడ్పీటిసి నేజమ్మ, కాంగ్రెస్ నాయకులు మోపతయ్య, శంకర్‌నాయక్, రాంజీనాయక్, రాజునాయక్, శ్రీనివాస్ రాథోడ్, గోపాల్ నాయక్, వివిధ గ్రామాల బంజారాలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఆయాలకు ప్రమోషన్ కల్పించాలి

● సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్



**కొల్లాపూర్,ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి ఆయాలుగా పని చేస్తున్న కార్మికులకు విద్యార్హత ప్రకారం ప్రమోషన్లు కల్పించాలని ఎస్ఎస్‌సి ఆధారంగా అంగన్‌వాడి టీచర్‌గా, మిని టీచర్‌గా ప్రమోషన్ ఇవ్వాలని సిఐటియు నాయకులు డి. ఈశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ అంగన్‌వాడి రంగంలో ఆయాలుగా గత 40 సంవత్సరాల నుంచి పని చేస్తున్న ఆయాలకు 10వ తరగతి పైనే ప్రమోషన్ ఇవ్వకుండా, ఇంటర్మీడియట్ పైనే ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పడం అంటే ఆయాల సేవలను విస్మరించడమే తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో ఇంటర్మీడియట్ పూర్తిచేసి అర్హత సాధించిన వారికి ఉద్యోగాలు భర్తీ చేస్తామని జిఓలు తీసుకురావడం వలన పదవ తరగతి చదువుకున్న అర్హత కలిగిన ఆయాలకు తెలంగాణ రాష్ట్రంలో 30 వేల మంది ఉద్యోగులకు ప్రమోష్ ఇవ్వకుండా అన్యాయం చేయడమే తప్ప మరొకటి కాదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసి ఆ జిఓను రద్దుచేసి వీరికి ప్రమోషన్ ఇచ్చి అనంతరం ఉద్యోగాలు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని వారు కోరారు. దేశవ్యాప్తంగా అంగన్‌వాడీలుగా పని చేస్తున్న టీచర్లు, ఆయాలకు ఎస్ఎస్‌సి అర్హత పెట్టి ఇప్పుడు ఇంటర్ ఉండాలంటే ఎట్లా అని ప్రశ్నించారు. అంగన్‌వాడి సెంటర్‌లో హెల్పర్‌గా పని చేస్తున్న ఉద్యోగులు ఇంటర్ చేయడం ఎలా సాధ్యమవుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పదో తరగతి పాస్ అయిన వారికి అంగన్‌వాడి ఉద్యోగాలు ప్రమోషన్లు అవకాశం కల్పిస్తున్నారని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగువేల మిని టీచర్లకు ప్రమోషన్ కల్పిస్తూ మెయిన్ టీచర్లుగా ఇవ్వడం జరిగిందని వారికి న్యాయం చేసిన ప్రభుత్వం ఆయాలకు అన్యాయం చేయడం సరైంది కాదని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యను పరిష్కారం చేయకపోతే రాబోయే కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయాలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన, పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కొల్లాపూర్ ఆర్డీఓ కార్యాలయంలోని డిఎఓ జమీల్‌కు ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో అంగన్‌వాడిఆయాలు, బేబీ,ఈశ్వరమ్మ,వసంత, వెంకటమ్మ, పోచమ్మ, గంగమ్మ, లక్ష్మ, రజిత పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**కొల్లాపూర్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** పెంట్లవెల్లి మండల పరిధిలోని గ్రామ పంచాయతీ వర్కర్ల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకులు ఈశ్వర్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వర్కర్లు పెంట్లవెల్లి ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సోమవారం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఓ ప్రసన్నకుమారికి ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ద్దేశించి సిఐటియు నాయకులు ఈశ్వర్ మాట్లాడుతూ పెంట్లవెల్లి మండలం గోపులాపూర్ గ్రామంలో ఏడు నెల నుండి గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు రాక, అప్పులు చేస కట్టలేక, ఏడు నెలల నుండి కార్మికులు పలు కష్టాలతో అల్లాడుతున్నారని ఆయన అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో రెండు నెలల నుండి వేతనాలు లేక ఇబ్బందులకు గురవుతూ జీవితాలు వెళ్లదీస్తున్నారని ఈశ్వర్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తక్షణమే వారి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, నూనెల, గుర్తింపు కార్డులు, ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం, పండుగ సెలవులు, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులతోవెట్టిచాకిరి చేయించుకునివారి శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. కార్మికులు వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ,నాయకులు కృష్ణయ్య, శ్రీనివాసులు, లక్ష్మి, మామియ, చాలమ్మ, ఈశ్వరమ్మ, రజిత, మహేష్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి ఎంపిడిఓకు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

## బావిలో దూకిన తల్లి, పిల్లని కాపాడిన 108 అంబులెన్స్ సిబ్బంది



**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ధన్వాడ మండల కేంద్రంలోని రామకృష్ణయ్య పల్లి అనే గ్రామంలో అలవేలు అనే మహిళ, తన మొదటి పెద్ద కొడుకు (2 సం॥) ఐదు నెలల చిన్న కూతురు, తను, ఇద్దరు పిల్లలతో, కుటుంబ కలహాలతో ఇంట్లో గొడవపడి, ఆత్మహత్య చేసుకుందామని ఊరిలో ఉన్న బావిలో దూకింది. వెంటనే స్థానికులు గమనించి వెంటనే 108 ధన్వాడ, మరికల్ అంబులెన్స్‌లకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ ప్రథమ చికిత్స చేస్తూ దగ్గరలో ఉన్న ధన్వాడ ఆసుపత్రికి తరలించారు అక్కడ వైద్యులు చికిత్స చేసి వైద్యం కోసం ఆ ముగ్గురిని నారాయణపేట జిల్లా ఆసుపత్రికి 108 అంబులెన్స్‌లో తరలించారు. అక్కడ డాక్టర్లు గమనించి చిన్న కూతురు ఐదు నెలల కూతురు,రెండు సంవత్సరాల కొడుకు అప్పటికే మృతి చెందారు. డాక్టర్లు పరిశీలించిన తర్వాత ఐదునెలల కూతుర్ని పరీక్షించిన తర్వాత అత్యవసర వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో అత్యవసర పరిస్థితులలో అత్యవసర సేవలు అందుబాటులో ఉన్న 108 అంబులెన్స్‌లు ధన్వాడ, నారాయణపేట సిబ్బందిని వారి కుటుంబీకులు అభినందించారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

-రూ.4519 ధర పలికిన వేరుశెనగ

**దేవరకద్ర,ఫిబ్రవరి26 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 2 కింటాళ్ళ వేరుశెనగను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ వేరుశెనగకు అత్యధికంగా రూ.4519 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## మార్చి 3న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి. రవినాయక్




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు 0 నుంచి 5 సంవత్సరాల్లోపు చిన్నారులు పోలియో చుక్కలు వేయించాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవినాయక్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో రూరల్ ప్రాంతంలో 583, అర్బన్‌లో 93 పోలియో కేంద్రాలు, 24 మొబైల్ టీంల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్ సమావేశ మందిరంలో పల్స్ పోలియో కార్యక్రమంపై నిర్వహించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 3న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డనుండి 5 సంవత్సరాల వరకు గల పిల్లలందరికి చుక్కలు వేయించాలని కలెక్టర్ కోరారు. బూత్ ఆక్టివిటి మరుసటి మూడు రోజులు (మార్చి 4,5 తేదీల్లో) ఇంటింటికి తిరిగి మిస్ అయిన వారికి పోలియో చుక్కలు వేయాలని కలెక్టర్ తెలిపారు. బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో ముఖ్యమైన కూడళ్లలో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేయాలనిఅన్నారు. ఇటుక తయారీ బట్టీలు, రైస్ మిల్లులు, వలస కార్మికుల పిల్లలు మిస్ కాకుండా దృష్టి సారించాలని అన్నారు. ఆశ,ఎఎన్ఎం, అంగన్‌వాడి సిబ్బంది, శాఖల అధికారులు కార్యక్రమ నిర్వహణలో చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమం సందర్భంగా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. నర్సింగ్ పారా మెడికల్ విద్యార్థినీ, విద్యార్థులతో పాటు లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, స్వచ్ఛంద సంస్థల సహకారం సైతం తీసుకోవాలని సూచించారు. జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చేందుకు ఐదు సంవత్సరాల్లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని ఆయన కోరారు. అంతకు ముందు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. కృష్ణ పల్స్ పోలియో వివరాలను వివరించారు.సమావేశంలో జడ్పీసీఈఓ రాఘవేంద్రరావు, డిఆర్‌డిఓ నర్సింహులు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

**మాగనూరు,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మి చెక్కులను నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీహరి పంపిణీ చేశారు. దాదాపు 32 మంది లబ్దిదారులకు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ప్రతి ఒక్కరు బాగా ఆలోచించి అభివృద్ధి వైపుకు ఓటు వేయాలని సూచించారు. ప్రజల ముదడుగు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని చెప్పారు.కార్యక్రమంలోతహసిల్దార్, ఎంపిపి శ్యామల చెన్నప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, ఆర్ఐ శ్రీశైలం పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ఆర్బీఐ వారు నిర్వహించే ఆర్థిక అక్షరాస్యతపై ప్రచురించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష విడుదల చేశారు. ఆర్థిక అక్షరాస్యత 2024 సరైన ఆరంభం అవండని ఫైనాన్షియల్ స్మార్ట్ అనే థీమ్‌తో ఎల్డీఎం విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఈనెల 27న 2కె రన్ స్టేడియం గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు

**కోయిల్‌కొండ,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** కోయిల్‌కొండ మండ లంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణం చేప ట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కోటి 57 లక్షలు మంజూరు చేయడం జరిగిందని బిజెపి అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మండల బిజెపి మాజీ అధ్యక్షుడు వెంకటరామరెడ్డిలు తెలిపారు. సోమవారం వా రు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటా యించడం జరిగిందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల తో మండలంలోని సిసి రోడ్ల నిర్మాణం త్వరగా చేపడితే బిల్లులు తొందరగా వస్తాయన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కం కింద మండలంలోని సిసి రోడ్ల నిర్మాణానికి కోటి 57 లక్షలు మంజూరు చేయడం పట్ల భారత ప్రధాని నరెంద్రమోడీకి, రాష్ట్ర బిజెపి నేతలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.